
# సంస్మృతి



ప్రముఖ పారిశ్రామికవేత్త, మైకామైనర్,
నిష్కపటి, నిరాడంబరత, నిర్మలత్వం, నిజాయితీలకు మారుపేరైన

## నాయుడు దశరథరామిరెడ్డి గారు

(ఎన్‌డిఆర్ గ్రూప్ కంపెనీల అధినేత)

**స్వర్గస్తులై 3తేదికి సంవత్సరం పూర్తవుతుంది.**

**3.1.2000 ప్రథమ వర్ధంతి**

నెల్లూరు జిల్లా, స్వగ్రామం మాచెర్లవారిపాలెంలో జరుగును.
వారిని సంస్మరించుకొంటూ ......

**కుటుంబ సభ్యులు**

మరియు **కంపెనీ సిబ్బంది**

# చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

శ్రీనివాసమూర్తి తరఫున దిలీప్ పత్రికల్లో ప్రకటన ఇస్తాడు. కేరళకు చెందిన తులసి (సిమ్రాన్) ఫోటో, మిగతావారి ఫోటోల కంటె శ్రీనివాసమూర్తికి బాగా నచ్చుతుంది. వెంటనే ఆమెను కలుసుకునేందుకు వెళ్తాడు. తులసికి వివాహమై వెళ్లిపోయినట్టు తెలుసుకుంటాడు. తన "టైం" బాగోలేదన్నట్టు బాధపడుతూ సింగపూర్ వస్తాడు. సింగపూరులో పని చేస్తున్న తులసి, శ్రీనివాసమూర్తికి కనిపిస్తుంది. ఆమెకు వివాహం కాలేదని తెలుస్తుంది. అతనికి "టైమ్" కలిసొచ్చినట్టు ఆనందం కలుగుతుంది.

శ్రీనివాసమూర్తి, తులసిని వివాహం చేసుకోదలిచాడన్న విషయం తెలియక దిలీప్ తులసిని పెళ్లి చేసుకో నిశ్చయిస్తాడు. అది తెలిసి దిలీప్‌ను పెళ్లి చేసుకోదలచిన ప్రియ శ్రీనివాసమూర్తిని ప్రేమిస్తుంది. ఇది తెలుసుకున్న శ్రీనివాసమూర్తి తనది బ్యాడ్ "టైం"గా భావించి గందరగోళంలో పడిపోతాడు.

ఈ తరహాలో ఇది వరకే ప్రేమ, పెళ్లి మీద కొన్ని చిత్రాలొచ్చాయి. చిత్రం చివరన ప్రేమ, పెళ్లి అర్థంలేని మలుపులు తిరుగుతుంది. ప్రేమ పెళ్లిని గురించి యువకులకు సరైన సందేశం ఇవ్వలేకపోతుంది. దర్శకుని నైపుణ్యం చిత్రంలో ఏ కోటా కనిపించదు. ఏ పాత్రా సరిగ్గా ఎదగలేదు. విజయపూరి, బాలాజీలు పోషించిన పాత్రకు ఏ సన్నివేశంలోనూ మాటలే లేవు.

కథా బలం లేకుండా ఇతర ఎన్ని హంగులు, ముఖ్యంగా లొకేషన్ల ఆర్భాటం ఎంతగా చూపినా అవన్నీ వృధాగానే తోస్తాయి. ఈ చిత్రంలో చూపిన సింగపూరులోని రాఫిల్స్ మెట్రోస్టేషన్, బొటానికల్ గార్డెన్స్, మలేషియాలోని ప్యాలెస్ ఆఫ్ గోల్డెన్ హార్సెస్, ఇలా ఇంకా కొన్ని లొకేషన్లు నిర్మాతను ఖర్చు చేసేందుకు పనికొచ్చాయే కాని, వాటి వల్ల చిత్రానికి ఒరిగిందేమీ లేదు. చిత్రం ప్రేక్షకుల అభిరుచికి అనువుగా కుదరలేదు.

ప్రభుదేవా, పృథ్వీ బాగా నటించారు. సిమ్రాన్ ముఖ్యంగా డ్రీమ్ సీన్సులో ముచ్చటైన డ్రస్సుల్లో బాగా మెరిపించింది. రాధికా చౌదరి మరో అందమైన ఆట బొమ్మగా వయ్యారాల విరుపులు ప్రదర్శించింది. అంతకూ చిత్ర నిర్మాత "టైమ్" బాగులేదనిపిస్తుంది.

# నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

సమావేశంలో ఎమ్పీ రాజేశ్వరమ్మ, ఎమ్మెల్యేలు పరసా రత్నం, కంభం విజయరామిరెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు రమేష్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, నెల్లూరు పార్టీ ఇన్‌ఛార్జి గోపాల కృష్ణయ్యచౌదరి, వెంకటగిరి పార్టీ ఇన్‌ఛార్జి సినీనటి శారద తదితరులు పాల్గొన్నారు.

## 24వార్డు టౌన్‌లో ఆదర్శమైన వార్డు

నెల్లూరుటౌన్‌లోని 24వార్డు అభివృద్ధి పనుల విషయమై ఇతర వార్డులకు ఆదర్శనీయమైన వార్డని జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి ప్రశంసించారు. 25తేది స్పిన్నింగ్ మిల్లు కాలనీలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 10లక్షల వ్యయంతో చేపట్టనున్న తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇదే వార్డులో కౌన్సిలర్ రాఘవరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడారు. 24వార్డులో మాదిరి ప్రతి వార్డులో సిమెంట్ రోడ్లతో పాటు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ వార్డులో స్పిన్నింగ్ మిల్ మూత పడడంతో ఉపాధికోల్పోయిన మహిళలు పొదుపులక్ష్మి గ్రూపులుగా ఏర్పడితే వివిధ వృత్తులలో శిక్షణ ఇస్తామన్నారు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్ రాఘవరెడ్డి పట్టుదలతో 24వార్డులో 70లక్షల రూపాయల విలువైన పనులు జరిగాయన్నారు. మునిసిపల్ ఛైర్మన్ దశరథరామయ్య, మునిసిపల్ ఇంజనీర్ ఇమామ్‌ముద్దీన్, కౌన్సిలర్ రాఘవరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ తన వార్డులో అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రశంసించడంతో రాఘవరెడ్డి ఉక్కిరిబిక్కిరయ్యాడు.


**జమీన్‌రైతు**

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ.100లు |
| విదేశాలకు చందా | రూ.650లు |



**వర్ధమాన సమాజ ఎన్నికలు**

వర్ధమాన సమాజ సర్వసభ్య సమావేశము ఎన్నికలు 8.1.2000 తేది శనివారం సాయంత్రం 4 గంటలకు సమాజ పఠనాలయము మిద్దెపైన జరుగును. సభ్యులందరూ హాల్గొన ప్రార్థన.

పొన్నాల రామసుబ్బారెడ్డి
కార్యదర్శి

**ఇండ్లు అమ్మబడును**

నెల్లూరు, భక్తవత్సల నగర్ టీచర్స్ కాలనీలో 33 అంకణము గల స్థలములో ఈ క్రింది ల్ల సౌకర్యాలు గల ఇండ్లు అమ్మడును.

(1) డోర్ నం. 26-1-1
(2) డోర్ నం. 26-1-2
(3) డోర్ నం. 26-1-1/1

వివరాలకు
ఏ. శ్రీకృష్ణయ్య
ఇందుకూరుపేట . 5/314
ఫోన్:3511

నాల్గవ అదనపు జిల్లా జోర్జు మరియు మోటార్స్ వెల్స్ యాక్సిడెంట్ క్లైమ్స్ ట్రిబ్యుకోర్టు.
కర్నూలు
M.V.O.P. No. 487
Between
కె. రాజ, s/o కె. వరమేశ్వర
- అర్జీదారు సింటు
Vs.
చింతల చిట్టి మరియు ఇద్ద ఇతరులు - రెస్పాండెంట్లు
TO చింతల చిట్టి, s/o లక్ష్మి బస్సు డ్రైవరు, బస్సు నంబరు A2016, హిందూ, వయస్సు 38 సం. కొడురు పాడు (Village), కొడురుపాPost), నెల్లూరు మండలము, నెల్లూజిల్లా

1వ రెస్పాండెంటుకు న

1వ రెస్పాండెంటు చింతల, s/o లక్ష్మయ్యకు తెలియ జేయుటునగా పై అర్జీదారు మీపై M.V. No. 487/99 కేసు పై కనబరచోర్టులో దాఖలు చేసి వున్నందున కేసు వాయిదా 17.1.2000 వేసి యున్నారు. 17.1.2000న పై కోర్టులో ఉదయం 10 గం నీవు గాని నీ తరఫున వకీలు గాని హాజరు కావలయునని తెలియుడ మైనది. మీరు హాజరు కాని కేసు మీ పరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.

టి. నాగభూషణము నాం,
బిఏ.
యు. విజయభాస్కర్, బియుఎల్.
అడ్వకేట్స్, అర్జీదారు వకీళ్ళు.

**వివాహసంబంధములకు**

అన్ని శాఖల బ్రాహ్మణ సంబంధములకు సంప్రదించండి. ఫోటో, జాతకంతో పాటు రూ.150లు సభ్యత్వం అవసరం. గత 6 సం.లుగా 160 మంది సంప్రదాయ కుటుంబాల వారికి కుదిర్చినాము. మా వద్ద సభ్యులుగా చేరిన వారికి మా ద్వారా సంబంధాలు కుదుర్చుకున్న వారికి నూతన సంవత్సర మరియు నూతన శతాబ్ద శుభాకాంక్షలు

S.V.S. Koteswara Rao
SVS MARRIAGE LINKS
27/79, Old Ground Water Office Building,
Balaji Nagar, Nellore - 2

National NIPPO
BATTERIES TORCHES
Get mOre out of Life





Technology from National Panasonic Japan.

# A Gift to Nellore for the Millennium



**Opening Shortly**

D.R. UTTHAMA
DAYS INN

## ఈ నూతన సహస్రాబ్ది మీ జీవితాల్లో కొంగ్రొత్త వెలుగులు నింపాలి!

మీ ఆదరాభిమానాలతో అనతికాలంలోనే నివాసయోగ్యమైన ఇళ్ల స్థలాలను అన్ని వసతులతో కరెంటు, రోడ్లు, టెలిఫోన్లు, ఇంటి నిర్మాణానికి ఋణవసతి మొదలైనవి అందించుటలో అగ్రగామి సంస్థగా పేరొందిన

మీ **శ్రీ నిర్మల రియల్ ఎస్టేట్స్** వారి నూతన 3వ కానుక

# శ్రీ నిర్మల మెగాసిటి

(హౌసింగ్ ప్రాజెక్టు)

వెంటనే ఇళ్లు నిర్మించుకోగల అన్ని వసతులతో రూపొందించబడిన పొదలకూరు రోడ్డులో

మా **నిర్మల మెగాసిటి** నందు ప్లాటు కొనుగోలు చేయండి!

మీ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాట వేయండి!!

**ప్రత్యేకతలు**

- ప్రతి 5 నిముషాలకు టౌన్‌బస్ సౌకర్యం కలదు.
- కరెంటు, మంచినీరు, సోలార్ పవర్‌తో వీధి దీపాలు. ప్రత్యేక సాయిమందిరం ఏర్పాటు చేయబడును.
- గృహనిర్మాణానికి ఋణసౌకర్యం కల్పించబడును.

వివరములకు :

**శ్రీ నిర్మల రియల్ ఎస్టేట్స్**
14/106 3, నిర్మల కాఫీ వర్క్స్ మిద్దెపైన
ఆనంవారి వీధి, నెల్లూరు . 524 001
ఫోన్ : 322188 (ఆఫీసు), 326296 (ఇల్లు), 311525 (సైట్ ఫోన్)



వై. నాగేంద్రప్రసాద్ రెడ్డి, బి.ఇ.
మేనేజింగ్ డైరక్టర్


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 091-861-327354. Offset Printing at ZaminRyot Press, Nel